

# విలాపం

**అంబల్ల జనార్దన్**

**కథ**

"హలో, మిస్టర్ వామన్‌రావ్ ప్లీజ్!"

"స్పీకింగ్"

"ఒరేయ్, నేనురా పతిని, చలపతిని"

"అరేయ్ పతీ! ఇక్కడా నన్ను విడిచిపెట్టవన్నమాట. ఇంతకీ ఎప్పుడొచ్చావ్ ముంబయి?"

"నిన్న మార్నింగ్ ఫ్లైట్‌లో, రేపు ప్రొద్దున్నే తిరుగు ప్రయాణం"

"నిన్న ప్రొద్దుననగా వచ్చినవాడివి, ఇప్పుడా ఫోను చేయడం? రాత్రికి మా ఇంటికి వస్తున్నావ్. అడ్రసు రాసుకో"

"నీ సోది నీదేగాని, నన్ను మాట్లాడనిస్తావా? నా షెడ్యూల్ చాలా టైట్‌గా ఉంది. మా బోర్డ్ మీటింగ్ ఎప్పటికైపోతుందో తెలీదు. ఆ తర్వాత కాక్‌టైల్స్, డిన్నరు. ఈ సారి వదిలెయ్"

"అలా చెప్పు. అయిదు నక్షత్రాల హోటల్లో, పంచభక్ష్య పరమాన్నం, సురాపానం వదిలి, మా ఇంట్లో పప్పు భోజనానికి ఎలా వస్తావ్. సరే! నీ ఖర్మ, నా ప్రాప్తం అనుకుంటాను."

"అలిగి సాధించడం ఇంకా మానలేదన్నమాట. నీ మాటే కానీయ్. పదిగంటల దాకా కడుపు మాడ్చుకుంటానంటే నేనేం చేసేది?"

"అలా రా, దారికి. వామనుడి ముందా నీ వానరగంతులు. అడ్రసు రాసుకో."

చలపతి వామనరావు అడ్రసు రాసుకున్నాడు. అతనున్నది ప్రెసిడెంట్ హోటల్‌కు దగ్గరే, రైల్వే ఆఫీసర్స్ క్వార్టర్స్, కొలాబాలో. పరవాలేదు. రాత్రి లేటయినా హోటల్‌కి తిరిగిరావడానికి ఎక్కువ సమయం పట్టదు అనుకున్నాడు, చలపతి.

చలపతి, వామన్‌రావు ఉస్మానియా యూనివర్సిటీలో ఇంటర్ నుంచి పి.జి.వరకు క్లాస్‌మేట్లు. రూంమేట్లు. పి.జీ.కాగానే ఉద్యోగం వేటలో పడ్డారు. చలపతికి చొరవ ఎక్కువ. గొర్రెతోక బెత్తెడుగానే ఉండే ప్రభుత్వోద్యోగంకంటే నైపుణ్యానికి పట్టంకట్టే కార్పొరేట్ రంగమే తన ఆశయసాధనకు అనుకూలం అనే ధృడ విశ్వాసంతో, ముంబయిలోని ఓ పెద్ద కార్పొరేట్ సంస్థలో చేరాడు. అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం ఆ గ్రూపు ఉత్తర భారత విభాగానికి అధిపతిగా ఉన్నాడు. అతని ఆఫీసు ఢిల్లీలో. వామనరావుకు చిన్నప్పటి నుంచి ఐ.ఏ.ఎస్. ఆఫీసరు కావాలని కోరిక. పరీక్షలకు బాగానే ప్రిపేర్ అయినా అతను క్వాలిఫై కాలేకపోయాడు, కాని క్లాస్ వన్ ఆఫీసరుగా రైల్వే సర్వీసులో ఎంపికయ్యాడు. దేశం నలుమూలలా తిరిగి ప్రస్తుతం ముంబయి హెడ్ క్వార్టర్స్‌గా ఉన్న వెస్టర్న్ రైల్వేలో జనరల్ మానేజరుగా ఉన్నాడు. మొత్తానికి ఇద్దరు మిత్రులూ వారు ఎంచుకున్న రంగాల్లో విజయం సాధించారు.

చలపతి వచ్చేసరికి వామన్‌రావు ఏదో తెలుగు చానెల్ చూస్తున్నాడు.

"పదిదాకా రానన్నవాడివి, తొమ్మిదిన్నరకే వచ్చావే?"

"ఆలస్యంగా వచ్చి నీ సాధింపులు భరించేకన్నా, ముందు వచ్చి నీ కథలు విందామని".

"ధన్యోస్మి. నా కథలు బావుంటాయన్నందుకు"

"నేనన్నది నువ్వు రాసే కథల గురించి కాదు, నువ్వు కబుర్లే కథల్లా చెబుతావని" చలపతి చురక అంటించాడు.

"నీ విసుర్లకేంగాని, విశేషాలేంటి? లైఫ్ ఎలా ఉంది?"

"నమస్కారమన్నయ్యా! ఇన్ని సంవత్సరాలకు తీరిందా మా ఇంటికి రావడానికి?" చలపతిని పలకరించింది మనోరమ, వామన్‌రావు భార్య.

"ఇప్పుడైనా తీరికెక్కడిదమ్మా? వీడు అలిగి సాధించబట్టిగాని. బోలుడు ఆఫీసు పని అలాగే వదిలేసి వచ్చాను."

"ఆఫీసు పనులు ఎప్పుడూ ఉండేవేగా అన్నయ్యా? ఇలా మనం కలిసి ఎన్నాళ్ళయిందో? ఈసారి వదిన్ని, పిల్లల్ని తీసుకరండి"

"మీ వదిన వరకు గ్యారంటీ ఇస్తాను గాని పిల్లల విషయం చెప్పలేనమ్మా. అడ్డాలనాడు బిడ్డలుగాని, గడ్డాలనాడు కాదన్నట్టు వారికి మాతో రావాలంటే బోర్ కొడుతుందంటారు. వాళ్ళకు వాళ్ళతోడిదే లోకం. వారి వ్యాపకాలు వాళ్ళవి, మన తరం వాళ్ళతో కలవడం నామోషీ." చలపతి బాధపడ్డాడు.

"నిజమేరా, మా పిల్లలు కూడా మాతో ఎక్కడికీ రారు. ఇప్పుడైతే అమ్మాయి అహమ్మదాబాదులో, అబ్బాయి అమెరికాలో మానేజ్‌మెంట్ చేస్తున్నారు గాని, ఇక్కడున్నప్పుడు మా చుట్టాలింటికి రమ్మంటే కూడా విసుక్కునేవారు."

"మీ వదిన వరకు గ్యారంటీ ఇస్తాను గాని పిల్లల విషయం చెప్పలేనమ్మా. అడ్డాలనాడు బిడ్డలుగాని, గడ్డాలనాడు కాదన్నట్టు వారికి మాతో రావాలంటే బోర్ కొడుతుందంటారు. వాళ్ళకు వాళ్ళతోడిదే లోకం. వారి వ్యాపకాలు వాళ్ళవి, మన తరం వాళ్ళతో కలవడం నామోషీ." చలపతి బాధపడ్డాడు.

"వినుక్కోరూ? వాళ్ళ చిన్నతనంలో వారిని పలకరించడానికి కూడా తీరికలేదు మీకు. ఎప్పుడూ క్యాంపులూ, మీటింగులు. అవీగాక ఓ చోటినుండి ఇంకోచోటికి ట్రాన్స్ ఫర్లు" అదునుచూసి మనోరమ కూడా భర్తకు చురకపెట్టింది.

"అవునమ్మా! ఇప్పుడాలోచిస్తే, ఉద్యోగ బాధ్యతల్లో మునిగి వ్యక్తిగతంగా మేము చాలా కోల్పోయామనిపిస్తోంది" చలపతి స్పందించాడు.

"ఇలా కబుర్లతోనే మీ అన్నయ్య కడుపు నింపుతావా? మీ అన్నయ్యకేమో గాని, నాకుమాత్రం భలే ఆకలేస్తోంది. చలపతికి కూడా ఆకలిగా ఉంది. పైగా అతనికి మధుమేహం".

"అయ్యో! మాటల్లో మరచేపోయాను. బజ్జీలు తప్ప వంటంతా అయింది. అయిదు నిమిషాల్లో వడ్డిస్తాను" వంటింట్లోకి వెళ్లింది మనోరమ.

"నాకు బజ్జీలు పడవమ్మా. ఆ వండిందేదో పెట్టు. రేపు ఉదయాన్నే ఢిల్లీ వెళ్ళాలి".

"రమా! వాడలాగే అంటాడుగానీ నువ్వు ఆ వంటేదో పూర్తి చేసి రా అందరం కలిసే తిందాం" అని భార్యతో అని

"ఏరా! బజ్జీలంటే చెవి కోసుకునేవాడివి, పడవంటావేమిటి?"

"ఇంకా పాతికేళ్ళనాటి చలపతినే అనుకుంటున్నావా? వయసుతోపాటు షుగరు, బి.పి. వచ్చాయి. మునుపటి తిండియావ చచ్చింది. అప్పుడు బతకడం తినడానికే అనుకునేవాణ్ణి. ఇప్పుడు బతకడానికి మాత్రమే తినాల్సొస్తోంది"

"ఏంట్రోయ్! వేదాంతంలో పడ్డావ్? వెళ్ళి ఫ్రెష్ అవు ఈలోగా రమ వంట పూర్తవుతుంది."

బాత్రూం వైపు నడిచాడు చలపతి.

వంటకాలన్ని టేబిల్‌పై సర్ది, ప్లేట్లు పెట్టింది మనోరమ. ఆ వంటకాలను చూసి నోరు తెరిచాడు చలపతి.

"అనవసరంగా శ్రమ పడ్డావమ్మా. ఇవన్నీ నేను తింటాననే? చపాతీలు, కూర, అన్నం చేస్తే సరిపోయేవి."

"శ్రమేంటన్నయ్యా? ఏళ్ళ తరువాత మా ఇంటికొచ్చారు. ఈ మాత్రం చేయకపోతే ఎలా?' అంటూ వడ్డించడం కొనసాగించింది మనోరమ.

"నువ్వూ కూర్చోమ్మా. నాకు కావలసినవి వడ్డించుకుంటాను".

"అవును రమా. నువ్వు కూర్చో. మనింట్లో వాడికి మొహమాటమేంటి?"

"అలా అన్నావు బావుంది. ఎక్కడ బలవంతంగా, నాకు పడనివి తినిపిస్తా వేమో అని హడలి చచ్చాను."

చలపతి రెండు కూరలు, పప్పు, చపాతీలు, సలాడ్ తీసుకున్నాడు.

"కార్పొరేట్ సంస్థలో పెద్ద హోదాలో ఉంటూ కూడా శాకాహారిగా టీ



టోటలర్‌గా మిగిలి ఉన్నందుకు నిన్నభినందించాలి" మనస్ఫూర్తిగా అన్నాడు వామన్‌రావు.

"ప్రైవేట్ రంగంలోని ఆఫీసర్లకి చాలా సాత్విక అలవాట్లు పాటించడం కష్టమే కాని, అసంభవం మాత్రం కాదు. ఒకప్పుడు పిండివంటలు, స్వీట్లు బాగానే లాగించేవాడిని. కాని ఇప్పుడు? లిమిటెడ్ తిండి, నో తీపివస్తువులు" ప్లేటు ప్రక్కకు జరిపాడు చలపతి.

"ఎంత షుగరున్నా మరీ రెండు చపాతీలతోనే సరిపుచ్చుతావా? బజ్జీలు నీకిష్టమని చేస్తే రెండే తిన్నావ్ ఈ మాత్రం తినడానికి ఎందుకొచ్చావ్" వామన్‌రావు నిష్ఠురపడ్డాడు.

"గత పదేళ్ళనుంచి, క్రమం తప్పని మార్నింగ్ వాక్, మితాహారంతో షుగర్‌ని కంట్రోల్‌లో ఉంచాను. మా వంశంలో ఎవరికీ డయాబిటీస్ లేదు. అందుకని నాకు షుగరుందని మొదటిసారి తెల్సినప్పుడు ఆశ్చర్యపోయాను. పనిఒత్తిడివల్ల టెన్షన్‌తో షుగర్ వ్యాధి వస్తుందని డాక్టరు చెప్పాడు. నివారణోపాయం అడిగితే ఓ ప్రశ్న వేశాడు.

"అన్నీ తిని మందులు కూడా తింటారా? లేక భోజనంలో పథ్యం పాటించి, మందుల అవసరం తగ్గిస్తారా?" అని. అటు తిండి ఖర్చు, ఇటు మందుల ఖర్చు, నా వల్ల కాదని, రెండో పద్ధతి ఎంచుకున్నాను. అందుకనే వ్యాధి అదుపులో ఉంది.

"అందుకే అంటారు, 'డయాబిటీస్ ఉన్నవారు డబ్బు కూడబెడతారు, నాలా హార్ట్ సమస్య ఉన్నవారు దివాళా తీస్తారు' అని. కాలేజీలో నీ అంత తిండిపోతు లేదు. ఎంతలా మారిపోయావు?" వామన్‌రావులో ఆశ్చర్యం.

"పరిస్థితులు మనిషిని మార్చేస్తాయి. షుగరుందని తెలిసేవరకు నేను భోజనప్రియుణ్ణే. మా డాక్టరుగారి మూడు సూత్రాలు నా భోజన అలవాట్లని మార్చేశాయి.

"ఆ సూత్రాలేంటో చెప్పండన్నయ్యా! ఈయన కూడా పాటిస్తారు. ఆ పొట్ట చూడండి ఎలా ముందుకొచ్చిందో? పెళ్ళైనప్పుడు ఎంత సన్నగా ఉండేవారో?" మనోరమ భర్తని ఉడికించింది.

"నువ్వు మాత్రం అప్పుడున్నట్టే ఉన్నావా? పిప్పళ్ళ బస్తాకు తోడబుట్టిందానిలా లేవూ?"

"నా అందాన్ని మీరెప్పుడు పొగిడారు గనక! అది సరేగానీ ఆ నియమాలేంటో తెలుసుకుని వాటిని పాటించండి."

"నాకే సూత్రాలూ అక్కరలేదు. బతికినన్ని రోజులు అన్నీ తింటాను. అనుభవిస్తాను. ఏదో ఓ రోజు పోయేదానికి, మనసు చంపుకుని బతకడమెందుకు?"

"ఆయనలాగే అంటాడు. మీరు చెప్పండన్నయ్యా."

"మొట్టమొదట నాలుక కత్తిరించాలి. అంటే జిహ్వా చాపల్యం తగ్గించాలి. రుచులకోసం పాకులాడవద్దు. చక్కెర మోతాదు పెంచని వస్తువులే తినాలి. అవి రుచిగా ఉన్నా లేకపోయినా."

"నా వల్ల కాదు బాబూ!" వామన్‌రావు చేతులెత్తేశాడు.

"రెండో సూత్రం విను. 'పేదవాడిలా జీవించు'. అంటే తినడానికి లేనివాడిలా, మితంగా తినాలి. రోజుకి ఎన్ని కాలరీలు అవసరమో అంతే తినాలి. డబ్బుందిగదా అని అడ్డమైన వస్తువులు

## ఇన్‌స్టంట్

"మీ భార్య గుండెపోటుతో హఠాత్తుగా మరణించిందట కదా" అంటూ పరామర్శించాడు పరమేశం కామేశాన్ని.

"అవును. నాకు మంచి ఫిల్టర్ కాఫీ తయారు చేసి ఇస్తానని చెప్పి వంటింట్లోకి వెళ్ళింది. అంతే! అక్కడే గుండెపోటు వచ్చి కిందపడిపోయింది."

"అప్పుడు నువ్వు ఏం చేశావు?"

"ఏంచేస్తాను. ఇన్‌స్టంట్ కాఫీ కలుపుకుని తాగాను" బాధగా అన్నాడు కామేశం.



ఇష్టమైనంతమేర లాగించొద్దు".

"అయ్యబాబోయ్! కడుపు మాడ్చుకోవడమే? నా వల్ల కాదు బాబూ! భోంచేసి గంట అయినా అవకముందే మళ్ళీ ఆకలేస్తుంది. ఆ మూడోదేదో ఎకరువు పెట్టు, వింటాను కాని పాటించను" వామన్‌రావు నిర్మొహమాటంగా అన్నాడు.

"దండుకోవాలని తినొద్దు. ఏదో పార్టీకో, ఫంక్షనుకో పోతే ఎన్నో రకాల పదార్థాలు నోరూరిస్తాయి. ముఖ్యంగా పిండివంటలు తినమని మరీ మరీ ఆహ్వానిస్తాయి. మనసునదుపులో పెట్టాలి. దొరికింది గదా అని బరకకూడదు."

"షుగర్‌కీ, నూనె పదార్థాలకీ ఏమిటీ లింకు?"

"నూనె పదార్థాలు శరీరంలో కొవ్వును పెంచుతాయి. ఆ కొవ్వు మన శరీరంలో తయారైన ఇన్సులిన్ పీల్చుకుంటుంది."

"ఒరి, ఒరి, ఒరి, సైన్సంటే ఆమడదూరం పారిపోయే నువ్వు ఎన్ని నేర్చావురా? అవునుకదూ? అవసరం మనిషికి ఏదైనా నేర్పిస్తుంది. ఈసారి నా దగ్గరకు వచ్చినప్పుడు మాత్రం నీ సూత్రాలు అటకెక్కించు. కావాలంటే రెండు మాత్రలు ఎక్కువ వేసుకో, డబ్బులు నేనిస్తాను."

"అప్పుడే దివాళా తీసానంటావ్, అప్పుడే డబ్బిస్తానంటావ్. కావాలంటే నేనే నీకు ఎదురు డబ్బిస్తాను కాని, నాకు పడని వస్తువులు తినమని మాత్రం బలవంతం చేయద్దు. రెండేళ్ళక్రితం ఊరెళ్ళినప్పుడు ఏవేవో పిండివంటలు చేసింది అమ్మ. అవి నేను తినకపోయేసరికి కళ్ళకి నీళ్ళు తెచ్చుకుంది. 'నీ చిన్నతనంలో గతిలేక పెట్టలేదు. ఇప్పుడు నేను పెట్టగలిగినా నీవు తినలేకపోతున్నావు. నా చేత్తో నీకు పెట్టే భాగ్యం లేదు' అంటూ బాధపడింది. నువు నమ్మవు గానీ ఇంట్లో అన్నం తినడం మానేశాను. నూనె రాయని పుల్కాలే తింటాను. నీలాంటి మిత్రులింటికో, చుట్టాల దగ్గరికో పోతే నా సూత్రాల అమలులో సడలింపు తప్ప అంటూ వాచీ చూశాడు చలపతి. పన్నెండున్నరైంది. చిన్నప్పటి నేస్తంతో ఇంకా గడపాలనుంది, కాని కుదరదు.

"నేనిక వస్తారా, వస్తా చెల్లెమ్మా!"

"మనం మాట్లాడుకున్నట్టే లేదు. రేపు ఉండిపోరాదు. నేనూ సెలవు పెడతాను. హాయిగా ఎలిఫెంటా వెళ్దాం"

"అవునన్నయ్యా. మేమూ ఇంతవరకు ఎలిఫెంటా వెళ్ళలేదు. నీ పుణ్యాన అదీ చూస్తాము." మనోరమ అంది.

చలపతి మెత్తబడ్డాడు. ఏమైతే అయిందని తను కూడా మర్నాడు సెలవు తీసుకోవాలని నిశ్చయించాడు.

"నాకూ మీతో ఇంకా గడపాలనుంది. రేపటి నా అపాయింట్‌మెంట్స్ కాన్సిల్ చేయమని పి.ఏ.కు ఫోన్ చేస్తాను రూం ఖాళీ చేసి రేపు టిఫిన్ టైంకి వస్తాను. రేపటిరోజు మన పాతరోజులు నెమరేసుకుందాం. హాయిగా గడుపుదాం. గుడ్‌నైట్" చలపతి హోటల్‌కి బయలుదేరాడు.

మర్నాడుదయం చలపతి రాగానే టిఫిన్ చేసి, ఎలిఫెంటా గుహలకి వెళ్ళడానికి గేట్‌వే ఆఫ్ ఇండియా వైపు బయలుదేరారు వామన్‌రావు, మనోరమ, చలపతి. సెలవు కాకపోయినా, పర్యాటకులతో




"చాలా థ్యాంక్స్‌రా వామా! నువ్వుగాని నిన్న బలవంతం చేయకపోతే ఈ అనుభూతి నాకు దక్కేది కాదు. ప్రొఫెషన్‌లో పైపైకి పాకాలన్న తృష్ణ వల్ల, జీవితంలో ఎన్నో మధురానుభూతులు కోల్పోయానిపిస్తోంది. హోదా, డబ్బు ఇచ్చే సుఖాలకు బందీలమై మనం నిజమైన ఆనందానికి ఎంత దూరంగా ఉన్నామో ఈరోజు తెలియవచ్చింది."

కళకళలాడుతోంది మన దేశ ద్వారం! ఎలిఫెంటా గుహలకి వెళ్ళే లాంచీలు ఒక్కొక్కటిగా బయలుదేరుతున్నాయి. చేపలకి, పక్షులకి వేయడానికి బ్రెడ్ స్లైసులు కొని, డీలక్స్ లాంచి టిక్కట్లు తీసుకుని కూర్చున్నారు మిత్రత్రయం.

నలభై నిమిషాల లాంచి ప్రయాణం ఆహ్లాదంగా సాగింది. బ్రెడ్ ముక్కలు గాల్లోనే అందుకునే పక్షులు, నీళ్ళపై విసిరి విసరగానే పైకి వచ్చి నోట కరచుకునే చేపలు, చుట్టుప్రక్కలా సముద్రం, సముద్రంలోంచి వేరే కోణంలో కనిపించే గేట్‌వే ఆఫ్ ఇండియా, తాజ్‌మహల్ హోటల్ కనువిందు చేశాయి. ఊపిరి సలపని పనుల్లో తల మునకలయ్యే చలపతికి ఈ విహారయాత్ర ఎంతో హాయినిచ్చింది. వామన్‌రావు దంపతులు కూడా ఆ అపురూప దృశ్యాన్ని సొంతం చేసుకున్నారు. చలపతి తన సెల్‌ఫోన్ కెమెరాలో కొన్ని దృశ్యాలు క్లిక్ చేశాడు. వామన్‌రావు తన డిజిటల్ కెమెరాలో ముప్పై సెకండ్ల వీడియో క్లిప్పింగ్‌లు ఎన్నో తీశాడు. ఎలిఫెంటా చేరగానే కాఫీ సేవించి ముందుకు నడిచారు. త్రిమూర్తి విగ్రహం దగ్గర ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్‌చే ఇన్‌స్టంట్ ఫొటోలు తీయించుకున్నారు. అరగంటలో గుహలు చుట్టేసి సముద్రతీరంలోని పార్కులో కూర్చున్నారు.

"చాలా థ్యాంక్స్‌రా వామా! నువ్వుగాని నిన్న బలవంతం చేయకపోతే ఈ అనుభూతి నాకు దక్కేది కాదు. ప్రొఫెషన్‌లో పైపైకి పాకాలన్న తృష్ణ వల్ల, జీవితంలో ఎన్నో మధురానుభూతులు కోల్పోయాననిపిస్తోంది. హోదా, డబ్బు ఇచ్చే సుఖాలకు బందీలమై మనం నిజమైన ఆనందానికి ఎంత దూరంగా ఉన్నామో ఈరోజు తెలియవచ్చింది."

"అందుకేరా నేను ప్రభుత్వరంగాన్ని ఎన్నుకుంది. మాకు బాధ్యతలకన్నా అధికారాలు ఎక్కువ. ఎకౌంటబిలిటీ కూడా అంతంతమాత్రమే. నీతో పోలిస్తే నేను సంతోషంగానే ఉన్నాను. అడ్డదారుల్లో ప్రమోషన్లు, ఆస్తులు కొట్టేయాలనుకునే నైజంవల్ల చాలామంది ప్రభుత్వ అధికారులు మనఃశాంతికి దూరమౌతారు. మనకా ఇబ్బందులు లేవు కాబట్టి హాయిగా ఉన్నాము. అఫ్‌కోర్స్ మనల్ని మన మానాన ఉండనీయక అడ్డుపుల్లలు వేసేవారికి కొదవలేదనుకో, కాని నొప్పించక తానొవ్వక తప్పించుకు తిరిగే నైపుణ్యం అలవర్చుకుంటే మన పెన్షనుకి ఢోకా ఉండదు. రిటైర్డ్ లైఫ్ ప్రశాంతంగా గడచిపోతుంది" వామనరావు అన్నాడు.

"అదృష్టవంతుడివి. మనం ఉద్యోగవేటలో పడ్డప్పటి నా అవసరాలు వేరు. దృక్పథం వేరు. ఇన్ని సంవత్సరాల నా అనుభవంతో నేను నేర్చుకున్నది, డబ్బుతో సుఖం కొనవచ్చు కాని సంతోషంగా ఉండలేము. సంతృప్తిలోంచి సంతోషం వస్తుంది. దానికి డబ్బే ప్రధానం కాదు. సంపాదనకి హద్దులేదు. సంపాదన నుండి దృష్టి మళ్ళిస్తేగాని సంతృప్తిగా ఉండలేము. అందుకే క్రమక్రమంగా దినదిన బాధ్యతలకి విరామం పెట్టి, సలహాదారుడిగా మిగిలిపోవాలనుకుంటున్నాను. ఓ రెండేళ్ళలో ఉద్యోగ సంకెళ్ళనుండి విముక్తి పొందాలనుకుంటున్నాను. ఇంతదాకా సంపాదించింది చాలు. దానితో నిత్యావసరాలకు దిగులు ఉండదు. ఇప్పటిదాకా బతికాను. ఇప్పుడు జీవిస్తాను. పద వెళ్దాం. మళ్ళీ మా చెల్లాయి చేతివంట ఆస్వాదించి, హాయిగా ఓ కునుకు తీస్తాను" చలపతి లేచాడు. మిగతా ఇద్దరూ అనుసరించారు.

చలపతి తన మాటమీద నిలబడతాడో లేదో గాని మనమూ ఆ వైపు ఓ అడుగువేద్దామా? బతకడం మానేసి జీవిద్దామా?"